www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | గురువారం | 10 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00




## తెలంగాణ పునర్నిర్మాణంలో సర్కారుబడులది కీలక పాత్ర



- తెలంగాణ టీచర్లే వారధులు.. రధసారధులు
- డీఎస్సీ విజేతలను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**65 రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తిచేశాం - సమాజానికి సమర్ధులైన పౌరులను అందించండి కొలివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లే ఉద్యోగాలు రాలే - ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపర్చేలా చర్యలు 2028 ఒలింపిక్స్లో తెలంగాణకు బంగారు పతకాలు రావాలి - నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునే రోజులు తెలంగాణలో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులంతా భవిష్యత్తు తరాలకు నిర్మాతలుగా అంకితభావంతో పని చేయాలని కోరారు.ఎల్బీ స్టేడియం వేదికగా DSC2024 రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇతర మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారుల సమక్షంలో ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందించారు.భారత దేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ లాంటి ఎందరో మహామహులను తీర్చిదిద్దినవి ప్రభుత్వ పాఠశాలలేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని చెబుతూ, ఈ సందర్భంగా సీఎంగారు ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు."విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసంతో బాధ్యతాయుతమైన భావి పౌరువులుగా తీర్చిదిద్దేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన జ్ఞానాన్ని, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ మానవీయ విలువలతో మెలిగే భవ్య సమాజ నిర్మాణంలో నావంతు పాత్ర నిర్వహిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" అని డీఎస్సీ ఎంపికైన అభ్యర్థులు ప్రతినబూనారు. ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను గుర్తించే ఇచ్చిన మాట ప్రకారం మీ కుటుంబాల్లో దసరా పండుగ సంతోషాలు నింపాలని నోటిఫికేషన్ ఇచ్చిన 65 రోజుల్లోగా నియామకాలు పూర్తి చేశాం. ప్రభుత్వ రంగంలోని 30 వేల పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులుంటే, ప్రైవేటు రంగంలో 10 వేల పాఠశాలల్లో ఏకంగా 34 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటేనే నమోషీగా మిగతా 2 లో..

## ఎన్ని కుట్రలు చేసినా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశాం - డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

- కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటం జరిగిందన్న డిప్యూటీ సీఎం
- గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోలేదని విమర్శ
- మా ప్రభుత్వం రాగానే టీచర్లకు పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామని వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటం జరిగిందని గుర్తు చేశారు. అయినప్పటికీ గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఉద్యోగాల భర్తీకి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పేదలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో టీచర్ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే టీచర్లకు పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసిందన్నారు. డీఎస్సీపై ప్రతిపక్షం ఎన్ని కుట్రలు చేసినా ఆగలేదన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం

- 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఈ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం
- నిర్ణీత గడువులోగా నివేదికను సమర్పించాలని ఏకసభ్య కమిషన్‌కు సూచన

హైదరాబాద్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక వచ్చాకే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సూచించారు. 24 గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఏకసభ్య కమిషన్ నిర్ణీత గడువులోగా నివేదికను సమర్పించాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణకు మిగతా 2 లో..

## తెలంగాణ పునర్నిర్మాణంలో సర్కారుబడులది కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి అందరూ ఆలోచించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో చదివామని గర్వంగా చెప్పుకునేలా ప్రైవేటు సంస్థలతో పోటీ పడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నాం.తొలిదశలో 5 వేల కోట్లు వెచ్చించి, 25 నియోజకవర్గాల్లో సకల వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్‌కు ఈనెల 11న శంకుస్థాపన చేయబోతున్నాం.నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతోనే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి గారి సారథ్యంలోని విద్యా కమిషన్ చేసే సూచనలను ఎప్పటికప్పుడు అమలు చేస్తాం.ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యం ప్రదర్శించిన బదిలీలు, ప్రమోషన్ల సమస్యను పరిష్కరించాం. ఎక్కడా చిన్న వివాదం లేకుండా 34 వేల మంది టీచర్లకు బదిలీలు చేయడంతో పాటు 21 వేల మందికి ప్రమోషన్లు కల్పించాం.తెలంగాణ భావితరాలను అద్భుతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత యువతరం టీచర్లదే. ఆ టీచర్లకు కావాల్సినవన్నీ సమకూర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది.యువత మాదకద్రవ్యాలకు, వ్యసనాలకు బానిసలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

## కవితను జైల్లో పెట్టినా భయపడకుండా పోరాటం చేస్తూనే ఉన్నాం - కేటీఆర్




హైదరాబాద్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : తన చెల్లెలు కవితను కక్షగట్టి తీహార్ జైల్లో పెట్టారని, అయినప్పటికీ తాము భయపడకుండా పోరాటం చేస్తూనే ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత మహ్మద్ అల్లావుద్దీన్, పలువురు తెలంగాణ నేతలు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను భయాందోళనకు గురి చేస్తోందన్నారు. రాష్ట్రంలో దసరా పండుగ చేసుకునే వీలులేకుండా భయానక వాతావరణం సృష్టించారని ఆరోపించారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వచ్చి ఉండేవన్నారు. ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుకోకుండా డీజేను బంద్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఒక్క మహిళకూ రూ. 2,500 రాలేదన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట లక్ష కోట్ల రూపాయలను కాజేయాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. కమీషన్లు రావు కాబట్టే ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు.హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని, అక్కడి ఫలితాలు చూశాక అయినా తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. కేసీఆర్ లేని లోటును హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరూ గుర్తుకు చేసుకుంటున్నారని తెలిపారు. సీఎం సొంత నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు అండగా నిలబడిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని దుర్మార్గంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## హర్యానాలో బీజేపీ గెలుపుపై స్పందించిన రాహుల్ గాంధీ



న్యూ ఢిల్లీ ,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : హర్యానాలో బీజేపీ విజయం సాధించడంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యాయి. హర్యానాలో ఊహించని ఫలితాలు వచ్చాయని... ఈ ఫలితాలపై విశ్లేషణ చేపట్టినట్లు చెప్పారు. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆ ఫిర్యాదులను విశ్లేషించి ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. హర్యానాలో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం, నిజం కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రజాగళాన్ని వినిపిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. కూటమిని గెలిపించిన జమ్మూకశ్మీర్ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు రాజ్యాంగం సాధించిన విజయం అన్నారు.హర్యానాలో బీజేపీ వరుసగా మూడోసారి అద్భుత విజయాన్ని సాధించింది. 90 సీట్లకు గాను 48 చోట్ల బీజేపీ గెలిచింది. కాంగ్రెస్ 37 సీట్లకు పరిమితమైంది. నిన్న ఉదయం కౌంటింగ్ ప్రారంభమైనప్పుడు రెండు పార్టీల మధ్య హోరాహోరీ కనిపించింది. ఆ తర్వాత క్రమంగా కాంగ్రెస్ వెనుకబడింది. బీజేపీ గెలిచిన పలుచోట్ల మెజార్టీ తక్కువగా ఉంది. దీంతో కాంగ్రెస్ నేతలు ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం

మొదటిపేజీ తరువాయి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. నాలుగుసార్లు సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ చివరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఈరోజు రేవంత్ రెడ్డి, కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి... ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## రాహుల్ గాంధీ ప్రజల మధ్య చిచ్చుపెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు - బీజేపీ ఎంపీ



హైదరాబాద్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : రాహుల్ గాంధీ ప్రజల మధ్య చిచ్చుపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. హర్యానా ప్రజలు బీజేపీని గెలిపించి అద్భుతమైన తీర్పు ఇచ్చారన్నారు. మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలలో జరుగనున్న ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కేపురం డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డితో కలిసి ఆయన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశం సుభిక్షంగా ఉండాలన్నా... అభివృద్ధి పథం వైపు నడవాలన్నా ప్రజలు బీజేపీకి అండగా నిలవాలన్నారు. దేశం మీద ప్రేమ ఉన్నవారు బీజేపీ తప్ప ఇతర పార్టీల వైపు చూడరని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను వాడుకుందని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం మాత్రం వారికి అండగా నిలిచిందన్నారు.వేర్పాటువాదులతో పొత్తు పెట్టుకునే కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీకి దేశం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు వ్యతిరేకమైన నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకున్నదన్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తుందో చెప్పాలని నిలదీశారు.

## 2028 వరకూ ఉచిత బియ్యం... కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



న్యూ ఢిల్లీ ,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : దసరా పండుగ సీజన్‌లో నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్రం శుభవార్త చెప్పింది. 2028 డిసెంబర్ వరకూ ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహార ధాన్యాలను అందించేందుకు ఉద్దేశించిన పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ను మరో నాలుగేళ్ళు పొడిగిస్తున్నామని, ఇందువల్ల ప్రభుత్వానికి రూ.17,082 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపింది. ఈ మొత్తం కేంద్రమే భరిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.ఫోర్టిఫైడ్ రైస్ నాణ్యతను పరీక్షించేందుకు 27 ఎన్ఏబీఎల్ ల్యాబ్స్‌ను వినియోగిస్తామని, విటమిన్ మినరల్ ప్రీమిక్స్ టెస్టింగ్ కోసం 11 ఎన్ఏబీఎల్ ల్యాబ్‌లు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన సప్లై చైన్ డవలప్‌మెంట్ కోసం రూ.11,000 కోట్లు ఇన్వెస్ట్ చేస్తామని మంత్రి తెలిపారు. కాగా, గుజరాత్‌లోని లోథాల్‌లో నేషనల్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి కూడా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు చెప్పారు. ఇందువల్ల 22,000 ఉద్యోగాల సృష్టి జరిగుతుందన్నారు. వివిధ దశల్లో ఈ ఎన్ఎంహెచ్‌సీని అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో 2,280 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి సైతం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందుకు రూ.4,406 కోట్ల ఖర్చవుతుందని చెప్పారు.

## ఒమర్ అబ్దుల్లాకు కేటీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అద్భుత విజయం సొంతం చేసుకున్న ఒమర్ అబ్దుల్లాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ విజయంతో మళ్లీ జమ్మూకశ్మీర్‌లో పునరాగమనం చేయడం అద్భుతమని కొనియాడారు. భారత్‌లోని అత్యంత అందమైన రాష్ట్రానికి పరిపాలన అందించనున్న మీకు మరోసారి శుభాకాంక్షలు అని కేటీఆర్ తన ట్వీట్‌లో



## రతన్ టాటా

జననం : 28 డిసెంబర్ 1937 - మరణం 09అక్టోబర్ 2024

ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా గారి మరణం పట్ల మెతుకు సీమ న్యూస్ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుంది. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది. వారి నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక . పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధాకరం. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా వారు ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. రతన్ టాటా గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తీవ్ర సంతాపాన్ని మెతుకు సీమ న్యూస్ యాజమాన్యం తెలియజేస్తుంది.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ కృషి



పెద్ద శంకరంపేట,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెద్ద శంకారంపేట్ లో ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంత్సరాలు అయిన సందర్భంగా స్వయం సేవకులు గ్రామ ప్రధాన వీధులలో ఘనవేష్ తో పద సంచలనం కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగభూషణం మాట్లాడుతూ భారత దేశం ధర్మం, సంస్కృతి సంప్రదాయాలను, దేశ సమైక్యాతను కాపాడుటకు ఆర్ఎస్ఎస్ 1925 విజయదశమి రోజున డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గే స్థాపించరని అని అన్నారు. భారత దేశం ప్రపంచానికి విశ్వగురువులాంటిధని అని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం ఎంఆశించకుండ సేవ కార్యక్రమాలు స్వయం సేవకులు చేస్తారని అని అన్నారు. భారతదేశం బాగుంటే ప్రపంచం అంత బాగుంటుంది అని ఆర్ఎస్ఎస్ శాఖ లో వ్యక్తి నిర్మాణం, క్రమశిక్షణ నేర్పడం జరుగుతుంది అని అన్నారు. కొందరు వ్యక్తులు భారత దేశంలో పుట్టి దేశం విచ్చిన్నం కోసం కుట్రలు పన్నుతున్నారని అ కుట్రలు తిప్పికొట్టేందుకు స్వయం సేవకులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశం అంత ఒక్కటే అనే భావన కల్గి ఉండాలి అదే విధంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ నకాశి రవి వర్మ జిల్లా భౌతిక ప్రముఖ్ తోట రవీందర్..బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్.. బండల శ్రావణ్.. ఆర్ఎస్ఎస్ ఖండ కార్యని జైహింద్ రెడ్డి, సీత రామ రావు దేశ్పండే, గాండ్ల సర్వేశ్వర..మల్లొండ మధు.. సతీష్ గౌడ్..విశ్వేశ్వర్ గౌడ్..క్రాంతి లాల్.. స్వయంసేవకులు పాల్గొన్నారు.

---

# సొంత నిధులతో దసరా కానుకగా చీరలు పంపిణీ చేసిన పడమటి అనంత్ రెడ్డి



కొండాపూర్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంతపల్లి మాజీ సర్పంచ్, కొండాపూర్ మండల యువ నాయకులు, పడమటి అనంత్ రెడ్డి ఆయన సొంత నిధులతో చెర్ల గోపులారం గ్రామంలోని మహిళలందరికీ తన సొంత నిధులతో స్వచ్ఛందంగా బతుకమ్మ పండుగ సందర్భంగా మరియు విజయదశమి దసరా పండుగ సందర్భంగా గ్రామ సోదరీమణులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా అనంత్ రెడ్డికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్ కలగజేయాలని భగవంతుని వేడుకున్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూన్న అనంత రెడ్డికి రాజకీయంగా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వివిధ డ్వాక్రా గ్రూపు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అనంత రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

---

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యం




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి పట్టణం లో బుధవారం నాడు గుర్తు తెలియని మగ వ్యక్తి వ!! అందజ 45-50 సం రాలు కలిగి ఉండి, సంగారెడ్డి శివారులో గల ఆర్యన్ ఫంక్షన్ హాల్ సమీపంలో దర్గా దగ్గర స్పృహ లేకుండా పడి ఉండగా, నర్సింహులు R/o HanumaniNagar-Sangareddy 100 & 108 కి ఫోన్ చేయగా, పోలీసు వారి సహాయం తో, 108 సిబ్బంది అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తిని సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకి షిఫ్ట్ చేయగా, డాక్టర్ చూసి చనిపోయినట్లు నిర్ధారించాగా, శవాన్ని మార్చురీ లో భద్రపర్చనైనది. అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తి ఎక్కడి నుండో వచ్చి, గత చాల రోజుల నుండి కింది బజార్,హనుమాన్ గుడి దగ్గర, దర్గా దగ్గర బిక్షాటన చేసుకుంటు రాత్రి సమయం లో హనుమాన్ గుడి దగ్గర పడుకునేవాడు. అట్టి మగ మనిషి ఒంటి పై నలుపు రంగు షర్ట్ & బూడిద రంగు ప్యాంటు దరించి ఉన్నాడు, చూచుటకు హిందువు వలే కనపడుచున్నాడు. ఎత్తు 5.7" అట్టి మగ వ్యక్తి అనారోగ్యం వలనో (లేదా) ఇతర ఏదైనా సమస్య వలనో చనిపోయి ఉండవచ్చును. ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది ఫోన్ నంబర్లకు కు సమాచారం ఇవ్వాలని సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ యం. భాస్కర్ మీడియా తొ తెలిపారు.

---

# అమ్మవారి అస్సీసులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి




జగదేవపూర్ రూరల్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి మండల నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేసి మొక్కులుచెల్లించుకున్నారు.అనంతరం ఆలయం పూజారులు స్వగతం పలికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మంచిగా పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు.విగ్రహ దాత గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజును ప్రతాప్ రెడ్డి అభినందించారు శివాజీ యూత్ కు శ్రీ అమ్మవారి విగ్రహం అందజేయడం ఎంతో అదృష్టం అని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో నాగరాజు కుటుంబం పై ఎప్పుడు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి అని చెప్పారు.అంతకుముందు దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,గ్రామ బి అర్ ఎస్ పార్టీ బుద్ధ నాగరాజు, స్థానిక మాజీ ఎంపిటిసి మహిళా మండల అధ్యక్షురాలు కవిత,మండల నాయకులు దాచారం కనకయ్య, సదల కరుణాకర్, బాలయ్య, బాల నర్సయ్య,శ్రీనివాస్ రెడ్డి,మల్లేశం,శివాజీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- గౌరీమాతకు పూజలు నిర్వహించిన.. మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక.... బతుకమ్మ పండుగ
- కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలకు హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి
- జిల్లా ప్రజలకు,సిబ్బందికి ముందుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు.






సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణ లో బతుకమ్మ పండుగ నిలుస్తుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిధిగా, జిల్లా కలెక్టర్, నారాయఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి , లతో కలిసి గౌరీమాతకు పూజలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బతుకమ్మ చరిత్ర గురించి ఇప్పటి తరం తోపాటు భవిషత్ తరానికి తెలియజేయవలసిన అవసరముందని అన్నారు. ప్రభుత్వం తరుపున బతుకమ్మ చరిత్ర ను కరపత్రాల రూపంలో ప్రచురించాలని అధికారులను ఆదేశించారు . కీడు మీద విజయం సాదించిన్నపుడే దసరా పండుగా చేసుకుంటాం మని అన్నారు . బతుకమ్మ పండుగ మహిళలకి ప్రత్యేకమని ప్రకృతి లో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని, చిన్న పెద్దలందరు తొమ్మిది రోజులు పాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడుకుంటారన్నారు. జిల్లా ప్రజలకు,సిబ్బందికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ప్రేమను, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మలను నిర్మించి, సామూహికంగా పాటలు పాడుతూ పూజలు చేస్తారని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రజల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేస్తుందని పేర్కొన్నారు. అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , పిడి డి ఆర్ డి ఏ , జ్యోతి , కలెక్టరేట్ మహిళా అధికారులు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---


# డీఎస్సీలో 39 ర్యాంకును సాధించిన శెట్టి రాజు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన శెట్టి ఎల్లవ్వ శ్రీనివాస్ దంపతుల కుమారుడు శెట్టి రాజు ఇటీవల ప్రకటించినటువంటి డీఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ టీచర్ ఉద్యోగాన్ని సంపాదించడం జరిగింది. తల్లి వ్యవసాయ కూలీ ,తండ్రి బ్రతుకుతెరువు కోసం దుబాయ్ వలస వెల్లి జీవనం సాగిస్తున్నారు..ఇలాంటి నేపథ్యంలో ఇంటి వద్ద ఉంటూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ సొంతంగా ప్రిపేర్ అయ్యి సిద్దిపేట జిల్లా స్థాయిలో డీఎస్సీలో 39 ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్ని పొందడంతో కుటుంబంలో సంతోషాలు వెల్లువిరియడం జరిగిందని అన్నారు.

---

# కడుపునొప్పి తాళలేక పురుగుల మందుతాగి వ్యక్తి మృతి



మునిపల్లి,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కేంద్రానికి చెందిన మన్నే శ్రీశైలం తండ్రి సంగయ్య, వయసు 51 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి, వ్యవసాయం, తేదీ.05.10.2024 నాడు రాత్రి అందాజా 8.00 గంటల సమయంలో తన ఇంట్లో వ్యవసాయ పత్తి పంటకు కొట్టడానికి తీసుకువచ్చిన పురుగుల మందును తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండగా, కుటుంబ సభ్యులు పలు హాస్పిటల్ లో చూపించగా అతనికి తగ్గకపోవడంతో మృతుడు తనకు తానుగా ఆత్మహత్య చేసుకొనుటకు పురుగుల మందు తాగి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందు 09/10/2024 నాడు మరణించగా మృతుని భార్య మన్నే అనుసుజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

# నూతన చట్టాల పై పూర్తి అవగాహన కలిగి ఉండి ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలి

- జరిగిన నేరాలను డిటెక్ట్ చేయడానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి..
- మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కుపాదం మోపాలి..
- మట్కా, గ్యాంబ్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి, అలవాటు పడిన నేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేయాలి..
- పండుగ సెలవుల దృష్ట్యా పెట్రోలింగ్, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ పై దృష్టి సారించాలి.
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నుండి పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన క్రైమ్ రివ్యూ మీటింగ్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రతి రోజు ఉదయం సిబ్బందితో రోల్ కాల్ నిర్వహించి, వారు చేయలసిన పని గురించి వివరిస్తూ ఎప్పటికప్పుడు వారికి సలహాలు సూచనలు చేయాలన్నారు. ప్రతి కేసులో యస్.హెచ్.ఒ నేరస్థలాన్ని సందర్శించి, నేరస్థల ఫోటోగ్రఫీ తీయించాలని, వీలైనంత తొందరగా నేరస్థలానికి చేరుకొని నేరస్థలాన్ని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని యస్. హెచ్.ఒ. లకు సూచనలు చేశారు. ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని ఎస్పీ తన అనుభవ పూర్వక సలహాలు సూచనలు చేశారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను చేదించడానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. ముఖ్యంగా గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, జిల్లాలో ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా, తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ, అనుమానిత వెహికిల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. మట్కా గ్యాంబ్లింగ్ నిర్వాసితులపై ప్రత్యేక నిఘా ఉంచి, ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. నేరాలను అదుపు చేయడానికి, జరిగిన నేరాలను డిటెక్ట్ చేయడంలో సిసి కామెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సిసి కామెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎక్కువగా ఆత్మహత్యలకు పురుగుల మందునే వినియోగిస్తున్నారని, ఆత్మహత్యలు నివారించడానికి ఫర్టిలైజర్స్ షాప్ యజమానులతో మాట్లాడి, అనుమానిత వ్యక్తులకు ఫర్టిలైజర్స్ అమ్మకుండా, రైతులకు మాత్రమే అమ్మే విధంగా గైడ్ చేయాలని సూచించారు. నూతన చట్టాల ప్రకారం అవసరం ఉన్న కేసులలో ముందస్తుగా డియస్పి నుండి అనుమతి పొంది ప్రథమ విచారణ చేసిన తరువాతనే కేసును నమోదు చేయాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు.

---

# ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా సమక్షంలో కొలువుదీరిన రాయికోడ్ మార్కెట్ కమిటీ




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల కేంద్రంలో గల ఫంక్షన్ మార్కెట్ యార్డ్ నందు స్థానిక ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్,ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మంత్తూరు సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా వినయ్ కుమార్ రాయికోడ్, మునిపల్లి మండలాలకు చెందిన నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ ముందుగా రాయికోడ్ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన రైతులకు, అధికారులకు,కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు,పత్రిక మిత్రులకు నమస్కారం చేశారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కు, డైరెక్టర్లకు, అభినందనలు తెలిపారు.వీరి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ అభివృద్ధి చెంది రాష్ట్రంలోని ఉన్నతమైన స్థాయికి రావాలని కోరుకుంటున్నాన్నారు.కొద్దీ రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి కావున ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను కార్యకర్తలే ఎమ్మెల్యేలుగా మారి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ప్రజలకు పార్టీ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.రుణమాఫీ పై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి రుణ మాఫీ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సిములు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ గొల్ల అంజయ్య,మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,సీనియర్ నాయకులు యేసయ్య,బస్వారాజ్ పాటిల్, సిద్దన్న పాటిల్,స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

# హానరో పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో బస్సు షెల్టర్ ఏర్పాటు




గుమ్మడిదల,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం పంచాయితీ మ్యాక్స్ న్ పరిశ్రమ చౌరస్తా వద్ద హెటిరో గ్రూప్ ఆఫ్ హానారో పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో బస్సు షెల్టర్ ఏర్పాటు చేసి బుధవారం స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం నిర్వహించారు హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఉన్న గ్రామాలలో సిఎస్ఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని పరిశ్రమ మేనేజర్ పి వెంకట్ రెడ్డి అన్నారు గ్రామస్తుల అభిప్రాయం మేరకే ఈ బస్టాప్ ను నిర్మించి ప్రారంభించామని తెలిపారు కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శి సంగీత తో పాటు పరిశ్రమ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

---

# మెడికల్ కాలేజీ పూర్తి చేసి ఎమ్మారై స్కానింగ్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలి

- పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- రాజీవ్ పార్కు మరమ్మత్తులు నిర్వహించాలి
- సంగారెడ్డి సిపిఎం పార్టీ ఏరియా రెండో మహాసభలు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి మెడికల్ కళాశాల పూర్తి చేసి ఎమ్మారై స్కానింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలని పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాజీవ్ పార్క్ మరమ్మత్తులు నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి జయరాజ్ అన్నారు. నిన్న సిపిఎం పార్టీ రెండో ఏరియా మహాసభ కామ్రేడ్, బుద్ధదేవ్ భట్టాచార్య నగర్ స్థానిక బాబానగర్ లో ఏరియా మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.

---

# సదాశివపేట మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ వేడుకలో పాల్గొన్న బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



సదాశివపేట,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో సదాశివపేట మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ,తెలంగాణ రాష్ట్రంలో మునుముందు ప్రజలకు సంపూర్ణమైన స్వేచ్ఛ, స్వాతంత్రాలతో కూడిన అభివృద్ధి జరుగుతుందని బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఆడపడుచులకు మరియు పట్టణ ప్రజలకు బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధికి సంపూర్ణంగా కలిసికట్టుగా నిలబడతామని తెలియజేశారు. ఈ యొక్క బతుకమ్మ సంబరాల్లో సదాశివపేట మున్సిపల్ సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ప్రముఖులు మరియు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# జిల్లా గ్రంధాలయ చైర్మన్ ను సన్మానించిన సీనియర్ నాయకులు బస్వారాజ్ పాటిల్



రాయికోడ్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రొత్తగా నియమించబడ్డ రాయికోడ్ మండలానికి చెందిన గొల్ల అంజయ్య ను సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారిని శాలువా, పూలమాలతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వారాజ్ పాటిల్ ఈ కార్యక్రమంలో నల్లంపల్లి పిఏసిఎస్ చైర్మన్ నాగిశెట్టి పాటిల్, మారుతీ రావ్, నాగేందర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

---

# పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం




పుల్కల్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : మండలంలోని పలు గ్రామాల ప్రజలు బుధవారం నాడు పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన . దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గా భవాని మండపాల ముందు తీర్థ ప్రసాదాలు పలు రకాల కూరగాయలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు మహిళలు పురుషులు అనే తేడా లేకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు దుర్గామాత మండపం వద్దకు వచ్చి దుర్గామాత అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రతి ఒక్కరూ తీర్థ ప్రసాదాలతో పాటు తమ కడుపునిండా భోజనం చేసి వెళ్లాలని ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఇలాంటి ఉచిత భోజనాలు చేయడం ద్వారా పలు రకాల రోగాలు దూరం అవుతాయని గ్రామస్తుల నమ్మకం కాబట్టి దుర్గా భవాని మాతను నిలబెట్టుకున్న ప్రతి గ్రామంలో ప్రతి మండపం వద్ద తమ గ్రామ ప్రజలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు కావున గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు ప్రతి ఒక్కరూ పొందాలని గ్రామాల దుర్గా భవాని సభ్యులు తెలిపారు ఇలాంటి అన్నదాన కార్యక్రమంలో అధిగ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని పలు గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఇందులో ఎలాంటి కుల మతాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆయా గ్రామాల్లో ఉన్న పురుషులతో సమానంగా మన ఇంటి ఆడపడుచులు అంతా కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడున్న తీర్థ ప్రసాదాలతో పాటు అన్న సంతర్పణను ప్రతి ఒక్కరూ తమ తమ కడుపునిండా భోజనం చేసి తమ గ్రామంలో వెలసిన దుర్గ భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తాము ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయా గ్రామాల ప్రజలు మొక్కుకున్నారు దుర్గ భవాని మాతకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక పలు రకాల కోరికలు కోరి అమ్మవారికి తోరణాలు కడతారు (నాడ ,) అట్టి దేవాలయం ముందు భక్తులు కడతారని ఆయా గ్రామాల కమిటీ సభ్యులు తెలిపారు మొక్కుకుంటారని గ్రామస్తుల నమ్మకం ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు..

# రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ప్రాథమిక శిక్షణ తరగతులు ముగింపు




గుమ్మడిదల,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ప్రాథమిక శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి గత పది రోజుల నుండి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్షావర్గ కార్యక్రమాలు గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద పాఠశాల ప్రాంగణం యందు నిర్వహించారు కార్యక్రమంలో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించరు ఈ విజయదశమి ఉత్సవంలో ప్రధాన వక్తగా విచ్చేసిన మెదక్ విభాగ్ ప్రచారక్ వడ్డేటి భూమేష్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్తలు వ్యక్తి నిర్మాణం అనే ప్రక్రియ ద్వారా దేశ నిర్మాణం అనే గొప్పనైన లక్ష్యాన్ని పెట్టుకుని పని చేస్తుంటారు. ప్రేమ,త్యాగము, సేవా అనేది ఈ ప్రపంచానికి అందించిన దేశం భారతదేశం అనేకమంది వ్యక్తుల బలిదానం కారణంగా స్వాతంత్రం వచ్చింది దానిని మనము సరైన దిశలో అనుభవించాలని సూచించారు ప్రతి వ్యక్తి సమాజం యొక్క బాగు కోసం ఆలోచించాలన్నారు మన కుటుంబ వ్యవస్థను, పర్యావరణాన్ని కాపాడాలని, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా ఉండాలని కోరారు ముఖ్య అతిథిగా విచ్చేసిన చిమ్ముల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభూమి పట్ల ప్రేమను,శ్రద్ధను ప్రదర్శించాలని దానిని కర్తవ్యంగా భావించాలని సూచించారు దేశా సంస్కృతిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ పట్లోళ్ల సురేందర్ రెడ్డి, ఇతర స్వయం సేవకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

---

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయండి

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలిసి వినతి పత్రం అందజేసిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలను కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నీ కలిసి బుధవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మెమోరాండంను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మొదటి విడత లోని నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ని మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని తెలిపారు. దానికి ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా నియోజకవర్గానికి మొదటి విడతలోని మంజూరు అయ్యేవిధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మరియు దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

# తుల్జభవాని మతను దర్శించుకున్న ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



నారాయణఖేడ్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జాపూర్ లో దసరా నవమి సందర్భంగా బుధవారం అమ్మవారిని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించారు,ఆలయ అర్చకులు పూర్ణహస్తితో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలను చల్లగా చూడాలని సుఖ సంతోషాలు ప్రసాధించాలిని వేడుకునమన్నారు. వారితో మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్,మాజీ ఎంపీటీసీ రాజు నాయక్,నరేష్ గౌడ్, దిశకమిటి సభ్యులు ప్రకాష్ రాథోడ్, మైపాతి నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

---

# రానున్నది బహుజన రాజ్యమే - బి.యస్.పి

### - ఒక్కొక్కోరం ఒక కాన్షీరాం అవుతాం - శశికాంత్ గిర్కల(జిల్లా అధ్యక్షులు)




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బి.యస్.పి వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరం గారి 18 వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శశికాంత్ గిర్కల గారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా బహుజన్ నాయక్ మాన్య శ్రీ కాన్షిరాం గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఈశ్వర్,విశిష్ట అతిథిగా సతీష్ గొల్ల పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ భారతదేశంలో బహుజనుల బతుకులు మార్చడం కొరకు ఉన్నటువంటి ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మాన్య శ్రీ కాన్షీరామ్ గారు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రలు చేసి బహుజనులలో చైతన్యం నింపి,మనువాద పార్టీలలో వణుకు పుట్టించి ఏనాడు అసెంబ్లీ,పార్లమెంట్ లో అడుగుపెట్టనటువంటి కులాలను ఐక్యం చేసి,అట్టి కులాలను ఎమ్మెల్యేలు ఎంపీలు చేసి దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో కుమారి మాయావతి గారిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసి, అక్కడ ఉన్నటువంటి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించి,జాతీయ అతి పెద్ద మూడవ పార్టీగా నిలబెట్టడం జరిగింది.కావున జిల్లాలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు కష్టపడి పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపు దిశగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీలు మోహన్, ప్రేమ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కోశాధికారి బుచ్చయ్య,వివిధ అసెంబ్లీల అధ్యక్షులు శ్రీశైలం,కృష్ణ ,దేవిదు,పందరి,శ్రీనివాస్, జిల్లా నాయకులు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు




కోహీర్,అక్టోబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సామాజిక ఉద్యమల పితామహుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల వర్గీకరణ చేయకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగలకు ఇచ్చిన మాటను విస్మరించి మాదిగలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు జరుగు చలో కలెక్టరేట్ విజయవంతం చేయడం కోసం కోహీర్ మండలం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు మహాజన సోషలిస్టు పార్టీ,ఎంఆర్పీఎస్ బృందం. జిల్లా ఇన్చార్జి అబ్రహం మాదిగ కోహీర్ మండల ఇన్చార్జి రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.ఇట్టి కార్యక్రమంలో.. ఉల్లాస్ మాదిగ ఇంచార్జ్, మైకల్,, సుకుమార్,ఎమ్.సునీల్ కుమార్, ఎన్. సుదీష్ కుమార్,రాజు,శ్రీకాంత్, చింటు, శేఖర్,లాజర్,జీవన్. పవన్. దిలీప్,అనిల్, సునీల్, విజయ్, సన్నీ,నవీన్, పౌలు లు పాల్గొన్నారు.









Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com